
# కర్త కర్మ క్రియ

## ముప్పా చొట్టి బాబు



రోజు రోజుకీ ధరవరలు పెరిగి పోతున్నాయి. మళ్ళీ మాటాడితే మండి పోతున్నాయి. అన్నిటితో పాటు నా ఒంగ్ర విలువ కూడా పెరిగింది. ఈ సంగతి నాకసలు తెలియకనే పోను. మొన్న జీతాలు రాగానే సిలోన్— కాదు— సెలూన్‌కి వెళ్ళి పని చేయించుకుని రూపాయి నోటిస్తే నాకు మళ్ళీ చిల్లరిచ్చాడే కాదు. 'చిల్లరేదయ్యా, చిల్లరా ?—' అంటే, 'సర్ !— ఈ మధ్య ధరలన్నీ పెంచారు సార్. మీ తలకాయ విలువ కూడా ముప్పావలా నుంచి రూపాయికి పెరిగింది' అంటూ గోడనంటించిన రేట్ల పట్టిక చూపించాడు.

చేతికి చిల్లర రాకపోతే మానె, లెక్కన దినుసులతో బాటు తన విలువను కూడా ఎక్కువ చేసుకున్నందుకు నా తలకాయను అభినందిస్తూ మెల్లగా —తేలిగ్గా— మెట్లు దిగా.

అయితే—

నన్ను మిక్కుటంగా బాధించిన విషయం మాత్రం ఒక్కటుంది.

* *

"ముందా గెడ్డం తీసెయ్" అన్నాడు బావ.

"వీల్లేదు" అన్నా.

"ఏం వంటో బాగా లేదా ?"

"బాగానే ఉంది"

"ఏదేనా మొక్కుందా ?"

"ఊహూఁ"

"భార్యని పుట్టింటికి పంపించావా ?"


"అవన్నీ మీ కనవసరం, పెర్సనల్ విషయాలు"

"అనవసరం కావచ్చు. ముందు నువ్వా గెడ్డం తీసెయ్యటం నా కవసరం."

"ఏం ?— నా గెడ్డం మీకేం అడ్డం ?—"

"అడ్డమే— నా దగ్గర పనిచేసే వాళ్ళెవరూ గెడ్డం పెంచటానికి వీల్లేదు. ఇక్కడ ఉద్యోగం చెయ్యటానికి వచ్చావా ? గెడ్డం పెంచుకు జపం చెయ్యటానికి వచ్చావా ?—"

వంటో బాగుండక పోవటం వల్లనైతేనేం, బద్ధకం వల్ల నైతేనేం, విఘ్నాయకుణ్ణి మరిచి




పోవటం వల్ల నైతేనేం గెడ్డం పెరిగి పోయిన మాట నిజం. అది నా తప్పుకాదు. పెరిగిన నా గెడ్డాన్ని తొలగించుకోక పోవటం మట్టుకు నా తప్పయితే కావచ్చు.

అయితే—

ఈ గెడ్డం ఎన్నెన్నిసార్లు కాపాడిందో నా కెంత ఉపకారం చేసిందో ఎంత గౌరవం తెచ్చిందో మీకేం తెలుసు ?—

ఎప్పుడేనా సెలవు కావాలంటే వంటో బాగా లేదని నా గెడ్డం చెప్పక తప్పిన సందర్భాలెన్నో? ఉద్యోగమ్మిడ్పుయినా 'ఒరే వెర్రి సన్నాసీ' అని ఏక వచన ప్రయోగం చేసిన ఆ వాళ్ళ చేతనే 'ఏ పంథ డోయ్, స్వామిజీ !— నమస్కారం, మిమ్మల్నే' అని గౌరవంగా పలికించింది ఎవరనుకున్నారూ ? ఈ గెడ్డం. ఈ గెడ్డమే. నా గెడ్డం చూసి నేను ఏ హిమాలయాల్లోనో తిరిగి వచ్చానని చెయి చూడ మంటూ వచ్చారు, కొందరమాయకులు. ఏదో వాళ్ళ చెయి చూసారు కదా అని నే చూడ్డంతో— వాళ్ళకారోగాలు తకీమని కుదరడంతో నా మీద అమితంగా భక్తి విశ్వాసం పెరిగి గెడ్డంతో పాటు నా పేరు ప్రఖ్యాతులు కూడా పెరిగాయంటే దీనికి కారణభూత మెవరు ?— నా గెడ్డమే !—

గుబురుగా పెరిగిన నా గెడ్డం చూసి మావాళ్ళు —అంటే— నా శ్రీమతి తండ్రి భయపడ్డ మాటా నిజమే. నేనెక్కడ సన్యాసం పుచ్చుకుం

పండిత డి. గోపాలాచార్యులవారి
**జీవామృతం**
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17



**డాక్టర్ వృత్తి చేయండి**



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.
ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి:
**Indian Homoeopathic College,**
(APW), JULLUNDUR CITY





**జామ్-బక్**
**శమనపర్చి మాన్పును!**

మీరు జామ్-బక్‌ను వాడిన తరువాత ... ఎందుకనగా, దానిలో ఎన్నబడిన మూలికా ... ఓషధులు గలవు. చర్మవ్యాధులకు, ... జామ్-బక్‌ను వాడండి. ... జామ్-బక్‌లో మీకు శమనము గలుగును. ...



Zam-Buk
జామ్-బక్
మూలికా బామ్

... అందరివద్దను దొరకును.
... (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
...

మద్రాస్ స్టేటుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్ మోతీ & కంపెనీ, మద్రాసు-1.


# కర్త కర్మ క్రియ





టానో అని, బిట్టు (అంటే ఎవిట్ అని నా అర్థం) బిగ్గడిల్లిన వాడ్నై లోగడ నాకు ప్రామిస్ చేసిన పోకెట్— కవ్— రిస్ట్‌వాచి పెలిడిపో వాళ్ల కోవా బిళ్ల పైజాది— తిప్పినా తిరగని ముళ్లు గలది బహూకరించిన వైనమూ వాస్తవమే.

ఇదివరలో నా ముక్కూ మొగమూ ఎరగని వాళ్లు నయితం మీటింగులో నన్ను మాటాడ మని లాక్కెళ్లటం పరిపాటి అయింది.

“మీరు ఆ గెడ్డం అలాగే ఉంచుకోండి. మేం వెయ్యబోయే నాటకాల్లోకి మిమ్మల్ని తప్ప కుండా తీసుకుంటాం” అన్నారొక నాటక అకాడమీ వారు.

ఇంతకీ—

మా ఆయన— అనగా నా యజమాని నన్ను గెడ్డం తీసెయ్య మనటానికి గల కారణం నాకింకా బోధ పడలే. ఒకవేళ మా ఆఫీసులో ఎక్కువగా అమ్మాయిల్ని ఉద్యోగంలోకి తీసుకోవటానికి కారణం వాళ్లకి గెడ్డం లేక పోవటమేనేమో?—

అమ్మాయిలంటే గుర్తొచ్చింది. నా గెడ్డానికి మరొక శత్రు వుంది. అది మరెవరో కాదు. నా శ్రీమతి. నా గెడ్డాన్ని చూస్తే ఆమె కెందుకో అంత చిరాకు!— ఆమె డైలాగ్ విన్నారా ?—

“అబ్బా, ఏమిటండీ ఈ గెడ్డమూ మీరూనూ. పిల్లలు కూడా ఝడుసుకుంటున్నారు. మీ పాడు గెడ్డం మంచి చంటాడి కివాళ సలపరం కూడా తగిలినట్టుంది. ఏమిటో మీ గెడ్డమూ, మీవేషాలూ తీసెయ్యండీ అంటే వినరు.”

“పొద్దున్న ఏవయిందనుకున్నారూ— మీ కెవరి తోనో మన గుమ్మంలో నించొని మాటాడు తున్నారు. గెడ్డం చూసి ఎవరో ముష్టి వాడను కుని దోసిలితో బియ్యం తెద్దును కదా అవ్—వ్వ! తీరాచూస్తే . . . నిర్ఘాంత పోయా!—”

“ఇదిగో— మిమ్మల్నే— మీకే చెబుతున్నది. మీరు గెడ్డం తీసేస్తే గాని ఇవాళ ఇంటికి రాన టానికి వీల్లేదు. మీకు బియ్యం పొయ్యను, తెలి సిందా ?—మీరు గెడ్డం తీసెయ్యటమో, లేదా నేనో మా వాళ్లింటికి వెళ్లటమో— ఏదో ఒకటి తేల్చండి. ఊ”— ఇదీ మదీయ శ్రీమత్యోపన్యాసం.

“కింకర్తవ్యమ్ ?—” అనే క్వెశ్చెన్‌మార్కువ్వ బోలు ముఖము గల వాడనై క్షురకర్మాగారాన్ని శరణు జొచ్చాను.

* * *

ఇంత కాలంగా పెంచిన ఈ గెడ్డాన్ని— ఈ అందమైన గెడ్డాన్ని— ఈ విలువయిన గెడ్డాన్ని తీసెయ్య వలసిందేనా ?— తప్పదూ ? ఊ ?—

అదిగో— అప్పుడే సబ్బు బాగా పట్టించాడు.

కత్తి నూరాడు.

గెడ్డం మీదికి పోనిచ్చాడు.

“ఆ—ఆ!—” నా కళ్లమ్మట నీళ్లు చిమ్మాయి.

“ఏం బాబూ, నొప్పెడుతూందా ?— కత్తి మెత్తంగా నూరానే !—”

“లేదు లేదు. నీ పని నువ్వు కానీ. అయినా ఈ నా బాధకి నువ్వేం కారకుడవు కాదు. నువ్వొకకే నిమిత్త మాత్రుడివి. అంతే దీనికి కర్త వేరు. నువ్వు చేసేది క్రియ. గెడ్డం తీసెయ్యక తప్పక పోవటం నా కర్మ !—” అన్నాను, గీతోపదేశంతో అర్జు నుణ్ని ఓదారుస్తున్న కృష్ణుడి పోజులో.

